
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 8-8-2025 పేజీలు : 12



## రామగుండంలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి

కేంద్రమంత్రికకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు వినతి

5




# హెచ్ఎంఎస్‌తో తెలంగాణ జాగృతి ములాఖత్


గోదావరిఖని, ఆగస్టు 7: హెచ్ఎంఎస్‌తో తెలంగాణ జాగృతి కలిసి పని చేసేందుకు మంతనాలు పూర్తయ్యాయి. కోల్‌బెల్ట్ ప్రాంతంలో బీఆర్ఎస్‌పై పోరుబాటకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కార్యాచరణ రూపొందిస్తోంది. బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) గౌరవ అధ్యక్షురాలిగా పదేళ్ళు కవిత కొనసాగారు. ఈ క్రమంలో ఆమె సింగరేణిలోని 11ఏరియాల్లో కేడర్‌ను ఏర్పాటు చేసుకొంది. కవితకు, బీఆర్ఎస్‌కు మధ్య కొన్ని నెలలుగా కలహాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు టీబీజీకేఎస్ బాధ్యతలు అప్పగించింది. దీనికి కౌంటర్‌గా కవిత సింగరేణిలో కొత్త రాజకీయానికి తెరలేపుతోంది. జాతీయ కార్మిక సంఘం హెచ్ఎంఎస్‌కు అనుబంధంగా ఉన్న సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్‌తో కలిసేందుకు కవిత సిద్ధపడింది. గత నెల 30న హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌తో హైదరాబాద్‌లో ఆమె చర్చించినట్టు తెలిసింది. సింగరేణిలో జాగృతికి సంబంధించిన ప్రతినిధులను, కేడర్‌ను హెచ్ఎంఎస్‌తో కలిసి నడిపేందుకు ప్రాథమికంగా అవగాహన జరిగినట్టు తెలిసింది. ఈనెల 10న సింగరేణిలోని 11 డివిజన్ల నుంచి సింగరేణి జాగృతి ప్రతినిధులు, హెచ్ఎంఎస్ అన్ని డివిజన్ల ప్రతినిధులతో సమావేశం ఏర్పరచి అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ మేరకు రెండు సంఘాలు డివిజన్ల స్థాయి నుంచి సన్నద్ధమవుతున్నాయి. కవిత తన రాజకీయ అస్తిత్వ నిర్మాణంలో భాగంగా అనుబంధంగా ఒక జాతీయ కార్మిక సంఘాన్ని కలుపుకొని నడిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్‌కు మద్దతుగా కవిత జాగృతి బృందం పని చేయడం ఆమె రాజకీయ కార్యకలాపాల్లో హెచ్ఎంఎస్ భాగస్వామ్యం కావడంపై పరస్పర అంగీకారం కుదిరినట్టు సమాచారం. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కోల్‌బెల్ట్ ప్రాంతం నుంచే కవిత అసెంబ్లీకి పోటీ చేసేందుకు కూడా ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ నుంచి ప్రతిపాదన చేసినట్టు తెలిసింది.

### ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులకు

## కార్పోరేట్ స్థాయి శిక్షణ

- పెద్ద ఎత్తున పేదలకు ప్రభుత్వం నిధులు ఖర్చు: కేకే మహేందర్ రెడ్డి
- లక్షలు విలువ చేసే ఆన్ లైన్ శిక్షణ ఉచితంగా అందజేత::కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

మిగతా 7లో...





## పింఛన్ల పెంపుపై పోరాటం తప్పదు..

- హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గద్దె దించుదాం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

మిగతా 7లో...

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

### కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి

**కోనరావుపేట: ఆగస్టు.7.(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాదకద్రవ్యాల వినాశక ప్రభావం పై అవగాహన కల్పించిన కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించాలని అలాగే హెల్మెట్ లేకుండా వాహనం నడపడం మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమే కాకుండా నేరం కూడా ప్రమాదకరమె అని అన్నారు అలాగే అతివేగంతో బైక్ పై వెళ్లిన మొబైల్ వాడకం వంటి అలవాట్లే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు ప్రజలంతా పోలీసులతో కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు గంజాయి హెరాయిన్ బ్రౌన్ షుగర్ మత్తు పదార్థాలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని నశింపజేస్తాయని డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితాలనే కాకుండా కుటుంబాలను నాశనం చేస్తుందని హెచ్చరించారు డ్రగ్స్ వినియోగించిన లేక విక్రయించిన గమనించిన వారు 100 కు సమాచారం అందించాలని తెలిపారు సమాచారం తెలిపిన వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు అత్యవసర సమయంలో 100 డయల్ సేవలు వినియోగించుకోవాలని అన్నారు ఎటువంటి గొడవలు దొంగతనాలు మహిళలపై వేధింపులు అనుమానస్పద వ్యక్తుల కదలికలను గమనించలని అన్నారు ఈ కార్యక్రమంలో రక్షకభటులు గ్రామస్తులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలలో పూర్ణిమ వేడుకలు

**ఇల్లందకుంట,ఆగస్టు07 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం రాచపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పల్లె రాములు ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ పూర్ణిమ పండుగను నిర్వహించారు. విద్యార్థినులు, విద్యార్థులకు రాఖీలు కట్టి పండుగను ఘనంగా చేసుకున్నారు. అన్నా చెల్లెలు, అక్కా తమ్ముడు బంధాలను గుర్తు చేసే రాఖీ పండుగలను అందరు జరుపుకోవాలన్నారు. 8వ తేదీ నుంచి వరుసగా మూడు రోజులు పాఠశాలలకు సెలవులు కావడంతో రెండు రోజులు ముందుగానే పాఠశాలలో రాఖీ పూర్ణిమ వేడుకలు చేసుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థి దశ నుండే ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

### ఏ ఎస్ ఐ నీలిమ




**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 7:** విద్యార్థులు విద్యార్థి దశ నుండే ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఏఎస్ఐ నీలిమ విద్యార్థులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల వేదవాస పాఠశాలలో నీ విద్యార్థులకు ప్రజాస్వామ్య అవగాహన కల్పించారు ఎన్నికల ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో విద్యార్థులకు వివరించారు మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు విజేతలకు ప్రశంస పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జూపాక ఉమాసాగర్ ప్రిన్సిపాల్ కోట సదానందం ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య సాధనలో చేనేతదే కీలక పాత్ర

### -సామజిక సామరసత వేదిక జిల్లా కన్వీనర్ మోర శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు - 7 (ప్రజా జ్యోతి):** సామజిక సామరసత వేదిక ఆధ్వర్యంలో 11 వ జాతీయ చేనేత దినోత్సవాన్ని జిల్లా కేంద్రం లోని నేతన్న విగ్రహం మరియు ఖాదీ భవన్ లో ఘనంగా నిర్వహించారు.

ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని సమరసత వేదిక జిల్లా కన్వీనర్ మోర శ్రీనివాస్ జిల్లా ప్రజలకు చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. చరిత్రలో ఈరోజు బెంగాల్ విభజనకు వ్యతిరేఖంగా స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన రోజు అని ,భారత స్వాతంత్ర్య ఉద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత అని అన్నారు. విదేశీ వస్త్రాలు బహిష్కరణ స్వదేశీ వస్తువుల పునరుద్ధరణ లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చింది అని బెంగాల్ రాజధాని కలకత్తాలోని టౌన్‌హాల్‌లో 1905 ఆగస్టు 7న పిలుపునివ్వడం జరిగిందని,అలా విదేశీ వస్తు బహిష్కరణలో కీలకపాత్ర వహించిన ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా నేడు మనం జరుపుకుంటున్నాం అని శ్రీనివాస్ అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రాచీన చేనేత చారిత్రక ప్రాధాన్యాన్ని,నేత కళాకారుల నైపుణ్యాన్ని, స్వదేశీ స్వావలంబనకి గుర్తింపుగా 2015 ఆగస్టు 7 నుండి అధికారికంగా జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించి చేనేత కు ప్రాధాన్యత ను పెంపొదించారని అన్నారు. చేనేత పరిశ్రమ గురించి ప్రజలలో చైతన్యాన్నికల్పించడం, సామాజిక ఆర్థిక అభివృద్ధి కి సహకారం అందించడం జాతీయ చేనేత దినోత్సవ లక్ష్యం అని శ్రీనివాస్ పేర్కొన్నారు. మనమంతా చేనేత ను ప్రోత్సహిద్దాం చేనేత కళాకారులని ఆదుకుందామన్నారు.



**విదేశీ వస్తువులు వద్దు**-స్వదేశీ యే మనకు ముద్దు అని మళ్ళీ రాబోయే తరానికి ఆవశ్యకం ఏర్పడే పరిస్థితి కనపడుతోందని ఇటీవల అమెరికా భారత్ పై సుంకాలు విధింపుతో తేట తెల్లం అవుతోందని శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఖాదీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో చేనేత కళాకారులైన ఆడేపు పోషవ్వ, తేల్ల కనకవ్వ, వెంగళరవీందర్, గుంటుక్ మధుసూదన్,రిక్కమల్లె కొమురయ్య,మంగళారపు రాజేశం, కళ్యాడపు దేవదాసు మరియు ఖాదీ నిర్వాహకుడు ఆడేపు రమేష్ లను సమరసత వేదిక నాయకులు మోర శ్రీనివాస్, కోడం రవి,గూడూరి భాస్కర్ పలు పార్టీల సంస్థలు నాయకులు నాగుల శ్రీనివాస్ , దూడమ్ శ్రీనివాస్,చిమ్మణి ప్రకాష్, మదాసు శ్రీనివాస్,గుడ్ల విష్ణు,గుజ్జే శివరామ్,గాజుల వేణు, దాసరి శ్రీనివాస్, పోతు శ్రీనివాస్,నవీన్ యాదవ్ , సుంచు ప్రకాశ్,బూట్ల మోహన్ ,సురేష్ ,వైశాలి,మాధవి తదితరులు సన్మానించారు.

## పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి


### 12 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్

### టేకు మల్ల సమ్మయ్య. -ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి




**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 07, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని ఈరోజు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగినదిఈ సందర్భంగా ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని విమర్శిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 12 నెలల నుండి వీరికి రావాల్సిన వేతనాలు ఇంతవరకు చెల్లించలేదు దీనితోపాటు వంట సరుకులకు పెట్టినటువంటి డబ్బులు ,అల్పాహారం బిల్లులు 2023 అక్టోబర్ నుండి నేటి వరకు రాలేదు . పెండింగ్ బిల్లులు చెల్లించలేదు అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించిన కూడా ప్రభుత్వం ఇంతవరకు చెల్లించకుండా కాలయాపన చేస్తుందని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం ఎన్నికల ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లిస్తామని ఇచ్చిన మాట అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందినీ అలాగే ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా నిత్యవసర వస్తువులు గ్యాస్, కోడిగుడ్లు ఏవైతే ఉన్నాయో ప్రభుత్వమే సరఫరా చేయాలినీ ప్రతి విద్యార్థికి తరగతి తొ సంబంధం లేకుండా మెనూ చార్జీలు 25 రూపాయలు ఇవ్వాలని వంట కార్మికులకు పని భద్రత కల్పించి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ప్రొసిడింగ్ ఆర్డర్స్ , డ్రెస్ కోడ్ తో బట్టలు ఇవ్వాలి వంట కార్మికులకు కేంద్ర ప్రభుత్వం రూపాయలు 600 మాత్రమే చెల్లిస్తున్నది కనీసం వేతనము ఇస్తూ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, సౌకర్యం తో పాటు గ్రీన్ ఛానల్ ద్వారా లేదా పి.ఎఫ్ ,ఎం ఎస్ ద్వారా బడ్జెట్ను రిలీజ్ చేయాలి నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయాలినీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మధ్యన భోజనం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు బొజ్జ సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి రజిత, కార్యదర్శి దేవేంద్ర, నాయకులు ఏం లక్ష్మి, బి భాగ్య, హాలియా , మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ ఎన్నిక



**ఇల్లందకుంట,ఆగస్టు07 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల శాఖను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియమాక పత్రాలు అందజేశారు. మండల ఉపాధ్యక్షుడిగా చేరాల వైకుంఠం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి లాల్ మహ్మద్, కార్యవర్గ సభ్యులు బండి మల్లయ్య, మర్రి భూమి రెడ్డి, రాం రాజయ్య, రేనుకుంట్ల సారయ్య, ఎడ్ల చిరంజీవి నియమించారు. ఈ కార్యక్రమంలో గూడెపు సారంగపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి, మండల అధ్యక్షులు రావుల రాజబాబు, రాజీరు, రాజయ్య, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత వాహనాల వినియోగం పై అందరూ దృష్టి సారించాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యురాలుకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , ఆగస్టు-07:** కాలుష్య రహిత వాహనాల వినియోగంపై మనమంతా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యురాలుకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్త్రీ నిధి ద్వారా సెర్ప్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన గంగభవాని గ్రామాఖ్య సంఘంలోని ధనలక్ష్మి స్వశక్తి సంఘ సభ్యురాలు ఏడెల్లి రజిత భర్త: తిరుపతి కు 3 లక్షల రూపాయల రుణం మంజూరు చేసి ఎలక్టికల్ ఆటోకొనుగోలుచేయించడం జరిగిందని అన్నారు.పర్యావరణానికి దొహద పడేలా కాలుష్య రహిత వాహనాలను ఇక ముందు అందరూ కొనుగోలు చేసేలా చూడాలని, అలాగే స్వశక్తి సంఘాల సభ్యులను మైక్రో ఫైనాన్స్ సంస్థ ల భారిన పడకుండా స్త్రీ నిధి రుణాలను ఎక్కువ మొత్తం లో వినియోగించుకోవాలని సూచించారు.స్త్రీ నిధి లో బకాయి లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి 100% రికవరీ ఉండేలా చూడాలని సంస్థ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కాళిందిని, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, స్త్రీ నిధి ప్రాంతీయ మేనేజర్ దుర్గాప్రసాద్, సెర్ప్, స్త్రీ నిధి సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చేనేత దినోత్సవ ఉత్సవాలు



**చొప్పదండి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు దండె రాజయ్య ఆధ్వర్యంలో చేనేత దినోత్సవ ఉత్సవాలు గురువారం నేతన్న విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపల్లి సాంబయ్య విజయలక్ష్మి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.అధ్యక్షుడు, వైస్ చైర్మేన్ మాట్లాడుతూ....చేనేత కార్మీకులు ఎదురుకొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. చేనేత కార్మీకులకు కూడా ఫించన్లు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లకు ప్రస్తుతం ఇస్తున్న 5లక్షలు కాకుండా అదనంగా 5లక్షలు కలిపి 10లక్షలు రూపాయలు ఇచ్చి చేనేత కార్మీకులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వల్లాల క్రిష్ణహరి, క్యాతం పురుషోత్తం, ఎన్నం మునిందర్, దూస రాము, దండె లింగన్న, ఎలిగేటి తిరుపతి సిరిపురం మల్లేశం మంచికట్ల విఠల్, జక్కని మల్లేశం, ఎలిగేటి శ్రీనివాస్, కల్యాణపు శ్రీనివాస్ గుండ నర్సయ్య ,మారంపెల్లి నాగభూషణం, చేనేత కార్మీక సంఘం, పవర్ లూం యాజమానులు, కార్మీక సంఘం తదితరులు పాల్గొన్నారు.

**ఆటో దుర్గయ్య కు సన్మానం:**చేనేత దినోత్సవం సందర్భంగా ఆటో దుర్గయ్యను పట్టణ అధ్యక్షులు దండే రాజయ్య సన్మానించారు. వర్షాకాలం రోడ్లు చెడిపోయినా, గుంతలు పడ్డ వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో మట్టి తెచ్చి గుంతలు పూడ్చడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దూస రాము దండే లింగన్న ,ఎలిగేటి తిరుపతి, గ్యాజంగి రాములు, జక్కని మల్లేశం, అడిగొప్పుల రాజేశం, కళ్యాణపు శ్రీనివాస్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రితో పెద్దపల్లి ఎంపీ, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి బేటీ

**ఈఎస్ఐ హాస్పిటల్స్ అభివృద్ధి కోసం కేంద్రమంత్రికి విజ్ఞప్తి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 7:** పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవియాని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తెలంగాణ కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి లు గురువారం ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు కేంద్ర మంత్రిని శాలువాలతో ఘనంగా సన్మానించి పులబొక్కె అందజేశారు. అనంతరం రాష్ట్రంలో ఉన్న రెండు ముఖ్య ఆరోగ్య మౌలిక వసతుల అంశాలను ప్రస్తావించారు. రామగుండం ఈ ఎస్సై హాస్పిటల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరారు. వేలాదిమంది కార్మికులు ఆశ్రయించే ఈ ఆసుపత్రి నెమ్మదిగా నిర్మాణంలో ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు.హైదరాబాద్ ఉప్పల్ లోని ఈ ఎస్సై హాస్పిటల్‌ను ఆధునీకరించాలని అందులో వైద్య సదుపాయాలను విస్తరించాలనే అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ "మన కార్మికులకు మెరుగైన వైద్యం అందాలంటే ఈ హాస్పిటల్స్ చాలా ముఖ్యం. నేను ఈ విషయాన్ని పార్లమెంట్ లో కూడా చెప్పాను. ఇది పెద్దపల్లి ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయం." అని స్పష్టం చేశారు.మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఈ ఎస్సై హాస్పిటల్స్ వలన కార్మిక కుటుంబాలకు రక్షణ లభిస్తుంది. కేంద్రం సహకరించాలి. తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కృషి చేస్తోంది." అని తెలిపారు. కేంద్ర మంత్రి మాండవియా సానుకూలంగా స్పందించి, "విషయం ప్రాధాన్యతతో పరిగణనలోకి తీసుకుంటాం. తక్షణమే ఆ మేరకు చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు

**పోస్టర్ ఆవిష్కరణ చేసిన అధ్యాపకులు**




**జమ్మికుంట, ఆగస్టు07 ( ప్రజాజ్యోతి ):** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో దూరవిద్య లో మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమన్వయ కర్త రాజేంద్రం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు.. ఆయన మాట్లాడుతూ... బిఏ, బికాం, బీఎస్సీ కోర్సులలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా ఆగస్టు 13 లోపు అప్లై చేసుకోవాలని తెలిపారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాలని, పూర్తి సమాచారం కోసం 7382929775 సంప్రదించాలన్నారు.

# మున్నూరు కాపు పట్టణ అధ్యక్షులు ఏబూసి శ్రీనివాస్ కు ఘన సన్మానం



**జమ్మికుంట,ఆగస్టు07 ( ప్రజాజ్యోతి ):**: మున్నూరు కాపు జమ్మికుంట పట్టణ నూతన అధ్యక్షునిగా ఏబూసి శ్రీనివాస్ ఎన్నిక కాగా గురువారం మండల కేంద్రంలో ఆయనను మున్నూరు కాపు కుల బాంధవులు, బంధుమిత్రులు, ఆ సంఘం నాయకులు శాలువతో ఘన సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏ బూసి కొమరయ్య, ఏబూసి మొగిలి, ఏ బూసి సమ్మయ్య, ఏ బూసి వీరస్వామి, ఏ బూసి వినయ్ కుమార్, ఏ బూసి అభిలాష్, ఏ బూసి విశ్వేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రక్షా బంధన్ వేడుకలు



**ఇల్లందకుంట,ఆగస్టు07 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం సిరిసేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రక్షా బంధన్ ఉత్సవాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో విద్యార్దులు ఒకరికొకరు రక్షలు కట్టుకొని మిఠాయిలు పంచుకున్నారు... స్వయం సేవక్ కొక్కుల దేవేందర్ విద్యార్దులకు రక్షా బంధన్ ప్రాముఖ్యతను వివరించారు. నువ్వు నాకు రక్షా నేను నీకు రక్షా మనమంతా కలిసి మన దేశానికి ధర్మానికి రక్షగా వుండాలని, తద్వారా మనమంతా సుఖ సంతోషాలతో వుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా

కొనరావుపేట:ఆగస్టు.7(ప్రజా జ్యోతి): మండలంలోని ధర్మరం శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపం లో బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా మండల కార్యశాల నిర్వహించచరూ.ఈ సందర్భంగా మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా ద్వారా ప్రజలలో జాతీయ భావం పెంపొందించే విధంగా స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన పోరాటాలని స్మరించు కోవాలని సూచించారు అలాగే ప్రతి ఒక్కరిలో దేశం పట్ల, జాతీయ జెండా పట్ల




పౌరులలో జాతీయ భావం పెంచే కార్యక్రమాలు తిరంగా యాత్ర ర్యాలీ, మరియు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మండల కన్వీనర్ మిర్యాల పురుషోత్తం రావు మండల ప్రధాన కార్యదర్శి బైరగొని సురేష్, దడిగే గంగయ్య, మండల ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, చీకటి మధు, కోశాధికారి వేల్పుల తిరుపతి, మహిళా మోక్ష అధ్యక్షురాలు తీగల జయశ్రీ, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలందర్ తీగల రవీందర్ జవ్వాజి తిరుపతి జింక వెంకటి, బొల్లారం తిరుపతి, జిన్నా అనిల్, దుర్గం తిరుపతి, సి హెచ్ శ్రీనివాస్, గుండా శ్రీకాంత్, రాజు, తిరుపతి, విజయ్, రవి, తిరుపతి, విజయ్, బాలరాజు, హరీష్, నాయకులు పాల్గొన్నారు.

# బాల సదనం లోని పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-07: బాల సదనం పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. లిపెద్దపల్లి మండలం చందంపల్లి బస్తి దావాఖానా, బాల సదనం, రంగంపల్లి లోని సఖి సెంటర్, ఓదెల మండలంలోని కొలునూరు పి.హెచ్.సి. ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, బస్తీ దావాఖానాలో ఔట్ పేషెంట్ సేవలు బాగా జరగాలని అన్నారు. డెంగ్యూ, మల్లేరియా ఇలాంటి వ్యాధి లక్షణాలు గలవారికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. బాల సదనంలోని పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలలకు వెళ్లేలా చూడాలని, పిల్లల విద్యా ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, చదువులో ముందు ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సఖి కేంద్రం ను ఆశ్రయించిన గృహహింస, ఫోక్సో కేసు, వివిధ సమస్యల్లో ఉన్న బాధితులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని అన్నారు. పోలీసు అధికారులతో సహకరించుకుంటూ ప్రతి కేసు సత్వరంగా పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. అనంతరం ఓదెల మండలం కొలనూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని, గర్భిణీ మహిళలకు ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం చేయాలని, పి.హెచ్.సి లో పైకప్పు మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, పీ.హెచ్.సి. డాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 3 నుంచి 7 లక్షల ప్యాకేజీతో టాస్క్ సెంటర్ ద్వారా ఉద్యోగాల కల్పన

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆగస్టు నెలలో 7 మంది అభ్యర్థులకు టాస్క్ ద్వారా ఎం.ఎన్.సి లలో ఉపాధి**

**రీజనల్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగులు వినియోగించుకోవాలి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-07:-** టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు చేసిన అభ్యర్థులకు 3 నుంచి 7 లక్షల ప్యాకేజీతో టాస్క్ సెంటర్ ఉద్యోగాలు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని టాస్క్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి టాస్క్ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి3 నుంచి 7 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. ఆగస్టు 2025 నెలలో టాస్క్ కేంద్రం నుండి నూతనంగా 7 గురు విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువత యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 6 నెలలో 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించేలా చర్యలు

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**టాస్క్ సెంటర్ ద్వారా అందించే కోర్సుల్లో గురించి విస్తృత ప్రచారం కల్పించాలి**

**యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-07:-** రాబోయే 6 నెలల కాలంలో పెద్దపల్లి జిల్లాకు 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాబోయే 6 నెలల కాలంలో మన పెద్దపల్లి జిల్లాలో 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశ్రమల శాఖ, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, వివిధ శాఖల పరిధిలో సమన్వయంతో వివిధ కార్యక్రమాలను అమలు చేసి ఉపాధి కల్పించాలని అన్నారు.యువతకు నాణ్యమైన ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం నిధులు, లాజిస్టిక్స్ ఇతర సౌకర్యాల కల్పనకు జిల్లా కలెక్టరేట్ నుంచి సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు నేర్చుకున్న యువతకు 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. టాస్క్ కేంద్రం లో చేపట్టిన వివిధ కోర్సుల గురించి ప్రజలకు సమాచారం లేనందున, వీటిలో నమోదు చేసుకునే యువత స్పందన తక్కువగా ఉందని అన్నారు. టాస్క్ సెంటర్ లో అందించే వివిధ కోర్సులు, వాటి రిజిస్ట్రేషన్, ఉపాధి అవకాశాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.యువతకు వివిధ నైపుణ్యాలలో శిక్షణ అందించి నాణ్యమైన ఉపాధి అవకాశాలు చూపించే వివిధ శిక్షణ సంస్థలకు సంపూర్ణ సహకారం కూడా పెద్దపల్లి జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని, మన జిల్లా కు మాత్రమే పరిమితం కాకుండా హైదరాబాదులో ఉన్న శిక్షణ సంస్థలను కూడా పరిశీలించి అక్కడ మన జిల్లా యువతకు శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాల కల్పన సాధ్యసాధ్యాల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ పరిధిలోని ఎరువులు, విత్తనాల షాపు ఏర్పాటుకు అవకాశం ఉన్నచోట కల్పించాలని అన్నారు. డ్రోన్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సాగు ఉత్పత్తి పెంపు అవకాశాలు పరిశీలించాలని, దీనిలో యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై స్టడీ చేయాలని అన్నారు. న్యాక్ ఆధ్వర్యంలో శశి ప్రీతం అకాడమీ ద్వారా అందించే సినిమాటోగ్రఫీ, సౌండింగ్, వీడియో ఎడిటింగ్, డబ్బింగ్ వంటి వివిధ కోర్సులలో ఆసక్తిగల యువతకు శిక్షణ అందించి ఉపాధి కల్పించే అవకాశం పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయండి

**-హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం ను సక్సెస్ చేయండి**

**-బిజెపి నేత, మాజీ మేయర్ సునీల్ రావు**



**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 07,(ప్రజాజ్యోతి):** రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసేలా చూడాలని ,పార్టీ సూచన మేరకు ఆగస్టు 10 నుండి 15 వరకు చేపట్టాల్సిన తిరంగా యాత్ర ప్రోగ్రాంలను సక్సెస్ చేయాలని బిజెపి నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు పిలుపునిచ్చారు. బిజెపి ఈస్ట్ జోన్ ఆధ్వర్యంలో గురువారం రోజున తిరంగా అభయాన్ సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజలతో కలిసి తిరంగా యాత్ర కార్యక్రమాలు నిర్వహించాలని, దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా ప్రోగ్రాములు నిర్వహిస్తూ , దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే. పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించింది అన్నారు. అందులో భాగంగా ఆగస్టు 10 నుండి 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తిస్తూ ప్లకార్డులు ప్రదర్శించాలని సూచించారు. 13 నుండి 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు. ఆగస్టు 12 నుండి 14 వరకు స్వాతంత్ర పోరాటకు స్మారక చిహ్నాలు, స్వాతంత్ర ఉద్యమంలో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు , యుద్ధ స్మారక చీనాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని ప్రాంతాలలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించే ప్రోగ్రాములు నిర్వహించాలన్నారు. మాజీ సైనికులు, అమరవీరులు, మాతృభూమి సేవలో ప్రాణాలర్పించిన పోలీసుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను సన్మానించాలని, ఆగస్టు 14న విభజన గాయాల మృతి దినం సందర్భంగా తగిన బ్యానర్లు , ప్లకార్డులతో మౌన ప్రదర్శనలు , మీటింగ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రోగ్రామ్లలో ప్రజా ప్రతినిధుల క్రియాశీలక భాగస్వామ్యం ఉండేలా చూడాలని తెలిపారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ దేశభక్తిని చాటి చెప్పుకోవడానికి హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయడానికి పార్టీ శ్రేణులు అందరూ తగిన కృషి చేయాలన్నారు. ఇట్టి సమావేశంలో ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ , మాజీ కార్పొరేటర్ లెక్కల వేణు , పాశం తిరుపతి , రాజు , బెల్లం నరేందర్ , సాగర్, అనిల్ తదితరులతోపాటు ఈస్ట్ జోన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రిని కలిసిన సుడా ఛైర్మన్



**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 07, (ప్రజాజ్యోతి):** కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడును ఢిల్లీలోని రాజ్ భవన్ మంత్రిత్వ కార్యాలయంలో సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిశారు.ఈ సందర్భంగా మంత్రిని నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లా కేంద్రమైన కరీంనగర్ సమీపంలో విమానాశ్రయం ఏర్పాటుకు సర్వే జరిపి నిధులు మంజూరు చేయాలని కోరారు. గతంలో సర్వే చేయడం జరిగిందని ఆది కార్యరూపం దాల్చలేదని కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక మంది దేశ విదేశాలలో నివసిస్తున్నారని అంతే కాకుండా గ్రానైట్ పరిశ్రమ విస్తరించి ఉండడం వల్ల వ్యాపారకార్య కలపాలకు అనుకూలంగా ఉంటుందని పరిశీంచవలసిందిగా నరేందర్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరినట్టు తెలిపారు.మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో ఒక అధికార బృందాన్ని పంపిస్తామని విమానాశ్రయానికి అనుకూలమైన ప్రదేశాలను చూపించాల్సిందిగా నరేందర్ రెడ్డి కి సూచించినట్టు పేర్కొన్నారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో నరేందర్ రెడ్డి తో పాటు కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి కూడా ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



**ఇల్లందకుంట,ఆగస్టు07( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం చిన్నకోమటిపల్లి గ్రామంలో ప్రాథమికొన్నత పాఠశాల లో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుత్తికొండ రాంబాబు ఆధ్వర్యంలో రాఖి పౌర్ణమి సందర్భంగా ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల బాలికలకు రాఖీలు కట్టించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అక్కా చెల్లి అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ వేడుకలు పాఠశాలలో నిర్వహించడం ద్వారా తోటి విద్యార్థిని విద్యార్థులకు సోదర భావం కలుగుతుంది అన్నారు.

# చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వ కృషి

**..... అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఆగస్టు -07:** చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ బి.వేణు తెలిపారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ బి.వేణు పాల్గొన్నారు.కలెక్టరేట్ కాంప్లెక్స్ మెయిన్ గేట్ నుంచి సమావేశం మందిరం వరకు చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీతలైన చేనేత కార్మికులకు, సీనియర్ నేతన్నల ను అదనపు కలెక్టర్ డి.వేణు శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.వేణు మాట్లాడుతూ, చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగంలో వాడే వివిధ యూనిఫామ్, స్కూల్ పిల్లల బట్టలు, మహిళా సంఘాలకు అందించే చీరలను చేనేత కార్మికుల వద్ద ఆర్డర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారు.అనంతరం చేనేత రంగం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, నేత కార్మికులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి

**కేంద్రమంత్రికకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు వినతి**



**గోదావరిఖని , ఆగస్టు 7(ప్రజా జ్యోతి) :** రామగుండం నియోజకవర్గంలో మన శ్రేయాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్,విజయ రమణా రావు విజ్ఞప్తి చేశారు.గురువారం ఢిల్లీలోకేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ను కలిసి వినతి పత్రం అందజేశారు.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో విమానాశ్రయం నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని,జిల్లా భౌగోళికం, పరిశ్రమలు,జనాభా వృద్ధి,రవాణా అవసరాలు తదితర అంశాలను మంత్రి కి వివరించారు.విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాలో వాణిజ్య,పారిశ్రామిక,పర్యాటక అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వివరించారు.అందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని,అవసరమైన సాంకేతిక పరిశీలనల అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ హామీ ఇచ్చినట్లు రామగుండం ఎమ్మెల్యే తెలిపారు.దీంతో పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి మరింత ఊపునిచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు





**కొనరావుపేట: ఆగస్టు.7(ప్రజా జ్యోతి):** మండలంలోని బావుసాయిపేట కనగర్తి పాఠశాలలో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనమందరము దేశానికి రక్షగా నిలవాలని అన్నారు అనంతరం విద్యార్థులతో రాఖీలు కట్టించుకున్నారు.

## కల్వర్టు పనుల నిర్మాణం

**కొనరావుపేట: ఆగస్టు.7(ప్రజా జ్యోతి):** మండలం లోనీ సుద్దాల క్రాస్ రోడ్ నుండి మంగళ్ళపల్లె వరకు బీటీ రోడ్డు నిర్మాణంలో భాగంగా బతుకమ్మ కుంట వద్ద కల్వర్టు పనులు నిర్మాణం జరుగుతున్నందున పరిసర గ్రామాల ప్రజలు వాహనా దారులు తగు జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు అలాగే పాఠశాల బస్సులు అటువైపు వెళ్ళరాదని తెలిపారు కల్వర్టు నిర్మాణ పనులు రెండు మూడు రోజులలో పూర్తి అవుతుందని వాహనదారులు గ్రామ ప్రజలు ఈ విషయాన్ని గ్రహించి సహకరించాలని కోరారు.



## కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సమీక్ష సమావేశం

**పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నేతలు..**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 07, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సమీక్ష సమావేశం నియోజకవర్గ ఈఆర్వో కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ పార్టీ రాజకీయ పార్టీల నేతలతో సమీక్ష సమావేశం జరిగింది . ఎన్నికల అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. కాంగ్రెస్ పార్టీ నుండి మడుపు మోహన్ ,బిజెపి నుండి గుగ్గిలపు రమేష్, నాంపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ నుండి సత్తినేని శ్రీనివాస్, టిడిపి నుండి కళ్యాడపు ఆగయ్య, సిపిఎం నుండి వాసుదేవరెడ్డి తదితరులు హాజరయ్యారు.



## అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-07:** అక్రమ ఇసుక రవాణా చేసే వారి పట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని అన్నారు. పక్కా సమాచారంతో ట్రాక్టర్ సీజ్ చేసిన పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని, నిబంధనలకు లోబడి అనుమతి ఉన్న వారు మాత్రమే ఇసుక రవాణా చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



## ఆటో ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థిని బిపరామర్శించిన కేకే మహేందర్ రెడ్డి

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** బొప్పాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి హర్షద్ రిజ్వాన్ ఆటో ప్రమాదంలో గాయపడి, కుడికాలు ఫ్రాక్చర్ అయింది. ఈ ఘటనపై స్పందించిన సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డి గురువారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్‌కి వెళ్లి రిజ్వాన్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన పరిస్థితులను హర్షద్ రిజ్వాన్ బాబాయితో మాట్లాడి తెలుసుకున్నారు. మహేందర్ రెడ్డితో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, జిల్లా నాయకులు పందిర్ల లింగం గౌడ్, నంది కిషన్, బండారి బాల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.



## గద్దర్ రెండో వర్ధంతి సభను విజయవంతం చేయాలి

**- తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శనిగరం బాబ్జి**




**హుజురాబాద్, ఆగస్టు 7, ప్రజా జ్యోతి :** ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండో వర్ధంతిని విజయవంతం చేయాలని తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శనిగరం బాబ్జి పిలుపునిచ్చారు. ఈనెల 8న హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్లో జరగనున్న ఈ సభకు పెద్ద సంఖ్యలో అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన కళాకారులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ... పీడిత, తాడిత ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గద్దర్‌కు ఘన నివాళులు అర్పించాలన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర గొప్పదని అన్నారు. పాట ద్వారా ప్రజలను మేల్కొల్పి వారి హక్కుల కోసం పోరాడే శక్తిని ఇచ్చిన మహా మాంత్రికుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్దర్ కుమార్తె, తెలంగాణ సాంస్కృతి సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్, ప్రధాన వక్తగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసిం హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా, పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కళాకారులచే గద్దర్‌కు ఆట, పాటల రూపంలో నివాళి కార్యక్రమం ఉంటుందని, అనంతరం అక్కడి నుండి సిటీ సెంట్రల్ హాల్ వరకు ర్యాలీగా వెళ్తామని ఆయన వివరించారు. కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, విద్యావంతులు, ప్రజాసంఘాల నాయకులు ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని గద్దర్ ఆశయాలను స్మరించుకోవాలని బాబ్జి కోరారు. ఈ సమావేశంలో కళాకారులు వడ్లకొండ అనిల్ కుమార్, పుల్ల వెంకన్న ,ఆవునూరు సుధాకర్, వేల్పుల విజయేందర్,చోలేటి రాజన్న ,రావుల తిరుపతి, ఎండి రహీం, మేకల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

**చేనేత పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక**

**తిరంగా అభియాన్ ప్రోగ్రాంను సక్సెస్ చేయాలి**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర.**



**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 07, (ప్రజాజ్యోతి):** చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని , చేనేత పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు గురువారం రోజున తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ ,బిజెపి నేత మాజీ జెడ్పిటిసి ల ఆధ్వర్యంలో మండలంలోని పచ్చునూర్ , తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించారు. అనంతరం మండల కార్యాశాల , తిరంగా అభియాన్ ప్రోగ్రాం కు సంబంధించిన సన్నాక సమావేశం జరిగింది. ఆయా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ భారతదేశంలో చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి , చేనేత కార్మికులను గౌరవించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా 1905 లో బ్రిటిష్ ఉత్పత్తులను బహిష్కరించడం ద్వారా స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందన్నారు. ప్రధానంగా ఈ ఉద్యమం దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం , స్థానిక చేనేత పరిశ్రమను బలోపేతం చేయడం వంటి లక్ష్యాలతో ముందుకు కొనసాగిందన్నారు. భారత్లో చేనేత రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని , గ్రామాల్లో వ్యవసాయం తర్వాత అత్యధిక జనాభాకు ఈ రంగమే ఉపాధి కల్పిస్తుందన్నారు. చేనేత పరిశ్రమతో ఎన్నో కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కట్టుబడి పని చేస్తుందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తిరంగా అభియాన్ ప్రోగ్రామ్ ను సక్సెస్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ తో దేశ ఖ్యాతినీ విశ్వానికి చాటి చెప్పడం జరిగిందన్నారు. భారతదేశ శక్తి సామర్థ్యాలు నేడు ప్రపంచ దేశాలు గుర్తించాయని , , దేశంలో ఉండే కాంగ్రెస్ , ఇతర ప్రతిపక్ష పార్టీలకు మాత్రం గుర్తించడం లేదని , ఆపరేషన్ సింధూరపై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తూ దేశాన్ని కించపరిచేలా వ్యవహరించడం దౌర్భాగ్యమన్నారు . బిజెపి నాయకులు కార్యకర్తలు తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా దేశ , త్రివిధ దళాల శక్తిసామర్థ్యాలు , గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించేలా, వాడ వాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలన్నారు. జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా తిమ్మాపూర్ , పచ్చునూరు గ్రామాలలో పలువురు చేనేత వృత్తిదారులు, కార్మికులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి , మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి,మాజీ ఎంపీటీసి ఒడ్డె రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి,రాష్ట్ర నాయకులు పుప్పాల రఘు, జిల్లా ఈసి సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,తమ్మనవేణి రాజు యాదవ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,కానుగంటి మధుకర్ రెడ్డి,రామిడి మహేందర్ రెడ్డి,ఉప్పులేటి జీవన్,వీణవంక అంజి,ఈగ వెంకటేశం, అందె శేఖర్,చేనేత సంఘం నాయకులు అడిచర్ల రవి, లక్ష్మణ్,పిస్క భూమేష్,రాజ్ కుమార్,బండి స్వామి,కాల్వ శ్రీనివాస్, మల్లేశం గౌడ్,మహేష్,కామెర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పెంపుపై పోరాటం తప్పదు

**- హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గద్దె దించుదాం**

**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**



**హుజురాబాద్, ఆగస్టు 7, ప్రజా జ్యోతి :**
ఎన్నికల సమయంలో ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా పింఛన్ల పెంపుపై పోరాటం తప్పదని, పింఛన్ల పెంపు కోసం ఎమ్మార్పీఎస్ పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. గురువారం స్థానిక సాయి రూప గార్డెన్ లో ఈనెల 13న హైదరాబాదులో జరిగే వికలాంగులు, వృద్ధుల మహా గర్జన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల ముందు వృద్ధుల, వికలాంగుల పింఛన్లు పెంచుతామని నమ్మించి మోసం చేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గద్దె దించుతామని ఆయన హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన కాలంలో వికలాంగులకు, వృద్ధులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని అన్నారు. వారు పరిపాలించిన కాలమంతా కేవలం నామమాత్రపు పింఛన్లే వచ్చాయని అన్నారు. అట్టడుగు వర్గాల బాధలు కన్నీళ్లు తెలిసిన తనకు వారి ప్రయోజనం కోసం పోరాటం చేశానని ఆయన అన్నారు. తన పోరాటం వల్లనే వృద్ధుల పెన్షన్లు పెరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ, టిడిపి ప్రభుత్వ హయాంలోనూ పింఛన్దారులకు ఎలాంటి లబ్ధి చేకూరలేదని, పోరాటం చేయడం వలన రాజకీయ నాయకుల్లో చలనం వచ్చి పింఛన్లను పెంచారని అన్నారు. ఎన్నికల సమయంలో వికలాంగులకు, వృద్ధులకు అనేక వాగ్దానాలు చేసిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన 20 నెలల తర్వాత కూడా వారి ప్రయోజనం గురించి ఆలోచించడం లేదని అన్నారు. జీవన ప్రయోజనం కోసం ఉపయోగపడే పింఛన్లను పెంచడానికి వారికి బడ్జెట్ ఉండదా అని అన్నారు. వందల కోట్ల రూపాయలు వెచ్చించి అందాల పోటీలు నిర్వహించడానికి డబ్బులు వస్తాయి కానీ వికలాంగులకు, వృద్ధులకు పింఛన్లు పెంచడానికి కనీసం ఆలోచన కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మంది వికలాంగులు వృద్ధుల పింఛన్దారులు ఉంటారని వీరందరినీ మోసం చేసిన రేవంత్ రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయని, మాట తప్పితే త్వరలోనే సీటు దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈనెల 13న హైదరాబాదులో జరిగే సభ కన్నా ముందే పింఛన్లను పెంపు చేయకపోతే కోటి మంది పింఛన్దారులు సీఎం గద్దె దించడానికి నడుం కడతారని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ మౌనం వీడాలని, ప్రజల సమస్యల పట్ల అసెంబ్లీలో మాట్లాడాలని అన్నారు. కేసీఆర్ లాంటి ప్రతి పక్ష నాయకుడు భారత దేశంలో ఎక్కడ లేడన్నారు. ముఖ్యమంత్రిగా విఫలమయ్యాడనే ప్రజలు ఆయనను పక్కన పెట్టారని అన్నారు. పెన్షన్ పెంచకపోయినా ప్రతిపక్షం మౌనంగా ఉంటుందేమో కానీ ఎమ్మార్పీఎస్ మౌనంగా ఉండదని హెచ్చరించారు.పెన్షన్ల పెంపు రేవంత్ సర్కారుకు రాజకీయ ఉరితాడుగా మారక తప్పదన్నారు. పెన్షన్లు పెంచడమా రేవంత్ రెడ్డి రాజీనామా చేయడమా తెలుసుకోవడమే సభ ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకుల, వికలాంగుల సంఘం నాయకులు రాఘవుల శ్రీనివాస్ పలువురు వికలాంగుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి శిక్షణ

**-పెద్ద ఎత్తున పేదలకు ప్రభుత్వం నిధులు ఖర్చు: కేకే మహేందర్ రెడ్డి**

**-లక్షలు విలువ చేసే ఆన్ లైన్ శిక్షణ ఉచితంగా అందజేత::కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





**తంగళ్ళపల్లి ఆగస్టు 7 :(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు రూ. లక్షల విలువైన కార్పొరేట్ స్థాయి శిక్షణ ఉచితంగా అందిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గురువారం తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని సోషల్ వెల్ఫేర్, సారంపల్లి లోని ట్రైబల్ వెల్ఫేర్, నేరెళ్ల లోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ లలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అన్ అకాడమీ ఆన్లైన్ క్లాస్ లను కేకే మహేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ విద్య ద్వారానే మార్పుసాధ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం రూ. లక్షలు విలువ చేసే ఆన్లైన్ శిక్షణ తరగతులు ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. విద్యార్థి పాఠాలు చక్కగా విని నోట్స్ రాసుకోవాలని సూచించారు. రోజు వాటిని మరోసారి చదువుకోవాలని పేర్కొన్నారు. పాఠాల్లో ఏమైనా సందేహాలు వస్తే నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణలో భాగంగా వచ్చే టెస్ట్ సిరీస్ ను ప్రాక్టీస్ చేయాలని కలెక్టర్ తెలిపారు. దీంతో ఐఐటీ, జే ఈ ఈ, నీట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించే అవకాశం ఉంటుందన్నారు. దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామని తెలిపారు.ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని వివరించారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## ఖాదీ చేనేత వస్తువులను ఆదరించండి

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి**



**చొప్పదండి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):**
స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఖాదీ చేనేత వస్త్రాలనువీలైనంత వాడుతూ చేనేతకళాకారులను ప్రోత్సహించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, చొప్పదండి మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు.చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో చేనేత కార్మిక సంఘం సామాజిక భవనంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగాసంఘం అధ్యక్షులు ఉడత రాజేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు ఏడవ తారీఖున జాతీయ చేనేత దినోత్సవం గా ప్రకటించిందని చెప్పారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత 68 ఏళ్ల పాటు ఏ ప్రభుత్వం చేనేత కార్మికులను గుర్తించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలోఎలిగేటి రాజు, అడిగొప్పుల సాయికిరణ్, అలిశెట్టి రంజిత్ కుమార్, ఉడుత రమేష్, ఎలిగేటి మల్లేశం, శ్రీనివాస్ , లక్ష్మీ నరసయ్య, దామోదర్, లక్ష్మీరాజం, తిరుపతి,కనకయ్య, అలిశెట్టి కనకయ్య అడిగోప్పల శంకరయ్య, కళ్లెం రవీందర్ రెడ్డి, దండే వెంకటేష్, బుస భీమయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



**చొప్పదండి, ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి)::**
తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చొప్పదండి పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో గురువారం వారోత్సవాలు నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత ,పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త వేరుగా ఇవ్వటం, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండటం తదితరాంశాలు వివరించారు. హెల్త్ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యకం,నార్మల్ డెలివరీలు, క్యాన్సర్ ముందస్తు పరీక్షలు, పిల్లలకు సమయానికి వ్యాక్సిన్ వేయడం గురించి వివరించారు. కార్యక్రమంలో మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ అనిత, ఆర్పిలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, సమాఖ్య ఓబీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీపై చేతులెత్తేసిన సర్కారు

**మాజీ ఎమ్మెల్యే రవిశంకర్**

**చొప్పదండి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్పాలనలోనానాఅగచాట్లుపడుతున్నారని,కాంగ్రెస్ సర్కారుఏడాదిలోనే రైతులకు మళ్లీ ఎరువుల కరువు తెచ్చిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకెరవిశంకర్అన్నారు.యూరియా సరఫరాపై సర్కార్చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు..కుస్తీలుమొదటికొచ్చాయని అన్నారు.పలు పీఏసీఎస్ల ఎదుట యూరియా కోసం రైతులు బారులు తీరడం బాధాకరమని అన్నారు.ఆధార్ కార్డులను లైన్లో పెట్టి నిరీక్షించే పరిస్థితి ఈ దరిద్రపు కాంగ్రెస్పాలనతెచ్చిందనిఆగ్రహంవ్యక్తంచేసారు.కేసీఆర్పాలనలోఎరువుల కోసం రైతులు పడ్డ గోసకు చరమగీతం పాడారని, గుర్తుచేశారు.సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నారని అన్నారు.

## నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనం దేశానికి రక్ష కావాలి

**బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 7:**
కాల్వ మండలంలోని పలు పాఠశాలలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజున ముందస్తుగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యార్థులతో రాఖీలు కట్టించుకున్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొత్తగట్టు నాగరాజు బీజేవైఎం మండల అధ్యక్షుడు పూరెల్ల దిలీప్ పోలింగ్ బూత్ అధ్యక్షులు ఎనగందుల సంతోష్ బిజెపి నాయకులు దాసరి కృష్ణ సంపంగి తిరుపతి తిప్పని నరేష్ దాసరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 2అండ్2ఏ ను సందర్శించిన సింగరేణి ఆర్జీ1 జిఎం



**గోదావరిఖని , ఆగస్టు 7(ప్రజా జ్యోతి):**
సింగరేణి ఆర్జీ1 జిఎం డి.లలిత్ కుమార్ జిడికే 2అండ్2ఏ ను సందర్శించారు.గురువారం 2అండ్2ఏ సెక్షన్‌లోని 2 సీమ్‌లోని ఎస్ ఎస్ 13/2ను పరిశీలించారు.2ఏ సెక్షన్ జీవితకాలం పెంచే భద్రతా అవగాహన 1సీమ్‌ను తిరిగి తెరవడం పై తగిన సలహాలు,సూచనలు అందజేశారు.తప్పనిసరిగా రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. సందర్శించిన వారిలో జిఎం తో పాటు ఏజెంట్ డి.రమేష్,భద్రతా అధికారి టి.శంకర్,ఇంజనీర్ ఎస్.హరీష్ ఉన్నారు.

## డ్రాయింగ్ పోటీలో బహుమతులు సాధించిన విద్యార్థి



**చొప్పదండి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో జడ్పీహెచ్ఎస్( బాలురు) విద్యార్థి టీ. తరుణ్ కుమార్ బహుమతులు సాధించాడు. కలెక్టర్ ఆడిటోరియంలో కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా మండల స్థాయిలో ప్రథమ బహుమతి, జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి విద్యార్థి తరుణ్ కుమార్ ను,గైడ్ టీచర్ చంద్రశేఖర్ ను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా చేనేత సంఘం నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడం అందరి బాధ్యత

**- సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి**

**- గంజాయి నిర్మూలనకు పాటుపడదాం**

**- అడిషనల్ డిసిపి వెంకటరమణ**



**హుజురాబాద్, ఆగస్ట్ 7, ప్రజా జ్యోతి :**
డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడం మన అందరి బాధ్యత అని, గంజాయి నిర్మూలనకు పాటుపడదామని అడిషనల్ డిసిపి వెంకటరమణ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని మామిండ్లవాడలో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 4 గంటల నుండి 8 గంటల వరకు మామిండ్ల వాడలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. సైబర్ నేరగాళ్లు పంపే మెసేజ్ లు, ఆఫర్లు తదితర ప్రలోభాలకు తలోగ్గి లింకులను ఓపెన్ చేయడం ద్వారా బ్యాంకు ఖాతాలోని డబ్బులు మాయమవుతాయని ఆయన తెలిపారు. మైనర్లు, యువకులు గంజాయికి బానిస అవుతున్నారని, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ ధ్యేయంగా పనిచేస్తుందని అందుకు ప్రజలందరి సహకారం అవసరం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనుమానిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. సరియైన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలను వాడ రాదని ఆయన తెలిపారు. దొంగిలించిన వాహనాలను కొనుగోలు చేయడం వల్ల మనం ఇబ్బందుల పాలు కావాల్సి వస్తుందని ఆయన అన్నారు. శాంతి భద్రత పరిరక్షణ కోసం పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అలాగే డ్రగ్స్ నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్డెన్ సెర్చ్ లో భాగంగా సరియైన ధ్రువపత్రాలు లేని సుమారు 52 ద్విచక్ర వాహనాలు, 10 ట్రాక్టర్లు, కార్లు తదితర వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్, జమ్మికుంట టౌన్, రూరల్ సిఐ లు కరుణాకర్, రామకృష్ణ, వెంకట్, లక్ష్మీనారాయణ, ఎస్సైలు యూనస్, తిరుపతి, తిరుపతి గౌడ్ లతోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్ లు

**ఈ నెల 13 వరకు గడువు, 14న సీట్ల కేటాయింపు**

**::ప్రిన్సిపల్ మామిల్ల విఠల్**



**తంగళ్ళపల్లి ఆగస్టు 7: (ప్రజా జ్యోతి):**
తంగళ్లపల్లి మండలం మండేపల్లి మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని ప్రిన్సిపల్ మామిల్ల విఠల్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం మండేపల్లి మోడల్ స్కూల్ లో 6 నుండి 10వ తరగతి వరకు, ఇంటర్ సిఇసి గ్రూపులో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వివరించారు. దరఖాస్తులకు ఆఖరి తేదీ ఈ నెల 13 వరకు ఉందని, స్పాట్ అడ్మిషన్ కేటాయింపు ఈ నెల 14న జరుగుతుందని తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్లలో ఆరవ తరగతి- 6, ఏడవ తరగతి- 8, ఎనిమిదవ తరగతి- 7, తొమ్మిదవ తరగతి- 12, పదవ తరగతి- 8 ఉన్నాయని స్పష్టం చేశారు. అడ్మిషన్ కావాల్సిన విద్యార్థులు వారి ముందు తరగతి మార్క్స్ మెమో, ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లతో 13న సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని, మెరిట్, పరీక్ష ఆధారంగా 14న సీట్లు కేటాయించబడతాయని పేర్కొన్నారు.

# స్ట్రక్చర్ మీటింగ్ ఒప్పందాలను అమలు చేయండి

**సింగరేణి సిఎండి కి వినతి**



**గోదావరిఖని , ఆగస్టు 7(ప్రజా జ్యోతి) :**
సింగరేణి యాజమాన్యంతో సంస్థ గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) కి జరిగిన స్ట్రక్చర్ కమిటీ,డైరెక్టర్ (పా) స్థాయి సమావేశాల్లో కుదుర్చుకున్న ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని ఆ యూనియన్ డిమాండ్ చేసింది.ఈ మేరకు గురువారం ఆ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు వాసిరెడ్డిసీతారామయ్య,రాజ్ కుమార్ హైదరాబాద్ సింగరేణి భవన్ లో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ బలరాం ను కలిసి వినతి పత్రం అందజేశారు.యాజమాన్యం అంగీకరించిన డిమాండ్ల పై ఇంత వరకు అమలు కోసం సర్క్యులర్ లు యాజమాన్యం జారీ చేయలేదని,దీని వల్ల కార్మికులు సమస్యలు పరిష్కారం కాక అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.వెంటనే సర్క్యులర్ లు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం లో కోరారు.మైనింగ్ స్టాఫ్,ట్రేడ్స్ మెన్ అనారోగ్యం తో అండర్ గ్రౌండ్ లో మెడికల్ అన్ఫిట్ ఐతే వారికి సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని,ఈపీ ఆపరేటర్లకు డి నుంచి సి,సి నుంచి బి కి ఖాళీలతో సంబంధం లేకుండా ప్రమోషన్ల ఇవ్వాలని,మారుపేర్ల సమస్య వెంటనే పరిష్కారం అయ్యేలాగా గవర్నమెంట్ తో పాటు అడ్వకేట్ జనరల్ ను సంప్రదించి కృషి చేయాలని వారు కోరారు.జూలై 31న కొత్తగూడెం లో జరిగిన మెడికల్ బోర్డులో 55 మంది మెడికల్ బోర్డుకి హాజరు కాగా 5గురినిమాత్రమే అన్ఫిట్ చేశారని,అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మళ్లీ మెడికల్ బోర్డు పెట్టాలని వారు సి అండ్ ఎండి ని విజ్ఞప్తి చేశారు.పదిహేను రోజుల్లో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్ల పై సర్క్యులర్ లు జారీ చేయించి అమలు చేస్తామని చైర్మన్ హామీ ఇచ్చారని గుర్తింపు సంఘం నాయకులు పేర్కొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**ఎబివిపి రాష్ట్ర నాయకుడు పూజం కార్తీక్.**

**కోనరావుపేట:ఆగస్టు.7(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో ఏబీవీపీ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు పూజ్యం కార్తీక్ మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా ఆయన విద్యార్థులకు నేను మీకు రక్ష మీరు నాకు రక్ష మనమందరం దేశానికి ఈ ధర్మానికి రక్ష అని విద్యార్థులకు తెలిపారు అదేవిధంగా దేశానికి ఏమైనా ఆపద



వచ్చినప్పుడు భారతీయులుగా మనమందరం కూడా ఈ భారతమాతకు భారతదేశానికి అండగా నిలబడాలని విద్యార్థులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండల కన్వీనర్ ఇట్టి రెడ్డి గణేష్ రెడ్డి కార్యదర్శి పాక చరణ్ సోషల్ మీడియా కన్వీనర్ అభిషేక్ లలిత్ సిమ్సన్ కృష్ణ కాంత్ అఖిల్ సంజయ్ పాఠశాల ప్రిన్సిపల్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలనకి సర్వ సిద్ధం

**జమ్మికుంట, ఆగస్టు07( ప్రజాజ్యోతి ):** జాతీయ నులిపురుగుల నిర్మూల కార్యక్రమంకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తెలిపారు. జమ్మికుంట మండల పరిషత్ లో మండల స్థాయి అధికారులకు ఎన్ డి డి మీద కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ఆగస్టు11న ప్రాథమిక పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేశామన్నారు. 11న ఆల్బెండజోల్ మాత్రలు వేసుకొని పిల్లలకు 18వ తేదీ న మళ్ళీ వేయడం జరుగుతుందని అన్నారు. నులిపురుగుల కార్యక్రమం విజయవంతం చేయుటకు ప్రజాప్రతినిధులు,అధికారులు, పత్రికా ప్రతినిధులు సహకరించగలరని కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్ , ఎంఈఓ హేమలత మేడం,డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, రమాదేవి అంగన్వాడి సూపర్వైజర్, మహేష్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్, నరేందర్ హెల్త్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ కొరకు కొట్లాడుతున్న ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ

**ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇన్చార్జ్ అంబాల నరేష్**

**సుల్తానాబాద్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** వికలాంగుల వృద్ధుల వితంతుల పెన్షన్ పెంచాలని పోరాటం చేస్తున్న ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ అని పెద్దపెల్లి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ అంబాల నరేష్ అన్నారు గురువారం పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేట గ్రామంలో ఈనెల 13న హైదరాబాద్ లో జరిగే వికలాంగుల వృద్ధుల వితంతుల మహా గర్జన కార్యక్రమానికి మండలంలో నుండి గ్రామాలలో అధిక సంఖ్యలో తరలిరావాలని అంబాల నరేష్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎబిసిడి వర్గీకరణకు సానుకూలంగా తీర్పు రావడం సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో వికలాంగుల వృద్ధుల వితంతుల పింఛన్ను పింఛను పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఇప్పటివరకు పించిని పెంచకుండా



వికలాంగులను మోసం చేస్తున్నారని అన్నారు అందుకే మందకృష్ణ మాదిగ ఈనెల హైదరాబాదులో జరిగే వికలాంగుల మహా గర్జనలో కార్యక్రమానికి పెద్దపల్లి మండలం లోని వివిధ గ్రామాల్లో వృద్ధులు వికలాంగులు వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జీఎం సమీక్ష

**రామగిరి, ఆగస్ట్ 07 (ప్రజాజ్యోతి) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు గురువారం కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆగస్టు 15న జీ.ఎం. కార్యాలయ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా జాతీయ పతాకావిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం, అనంతరం ఏరియాలోని ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమం, తదుపరి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో ఏరియా




ఇంజనీర్ వై.వి. శేఖరబాబు, ఎస్వోటుజియంలు బండి సత్యనారాయణ, ఎం. రామ్మోహన్, ప్రాజెక్ట్ అధికారులు సి. హెచ్. వెంకటరమణ, జె. రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు బానుప్రసాద్ రావు, డి. జనార్దన రెడ్డి, రాజేంద్ర కుమార్, బి.వి. సత్యనారాయణ, కాశీ విశ్వేశ్వరరావు, బి. సుదర్శనం, కళ్యాణ్ చక్రవర్తి, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శిగా తాండ్ర అనిల్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 7:**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన తాండ్ర అనిల్ ను ఎసి పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా ఎస్సీ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మారేడు మోహన్ సూచన మేరకు జిల్లా అధ్యక్షులు బొస్కే సంతోష్ జిల్లా అధికార ప్రతినిధి కల్లేపల్లి సాగర ఆధ్వర్యంలో గురువారం రోజున నియమించారు ఈ సందర్భంగా తాండ్ర అనిల్ మాట్లాడుతూ నాపై



నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన వారికి నా ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు దళిత జాతి హక్కుల కొరకు తమ వంతు పోరాడుతా అన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష




**సుల్తానాబాద్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష నవజాత శిశువులకు అమృత ఆహారం అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ తిరుమల్ రావు, 320జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ లు అన్నారు. సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నరసయ్య పల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు, 320జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ల సహకారంతో గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కార్యకర్తలతో కలిసి సీమంతం కార్యక్రమంలో భాగంగా.. పసుపు, కుంకుమ, గాజులు, మిఠాయి, పండ్లతో పాటు చీరలను అందజేశారు. అనంతరం ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన జరిపించి, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప రాణి మాట్లాడుతూ.. తల్లి తన బిడ్డకు పాలు ఇవ్వడంవలన బిడ్డకి, తల్లికి ఒక విడదీయరాని, అనిర్వచనీయమైన అనుబంధం ఏర్పడుతుందని తెలిపారు. అలాగే లయన్స్ క్లబ్ సమాజానికి అవసరమైన అనేక వినూత్నమైన సేవా కార్యక్రమాలను చేపట్టి, సమాజ అభ్యున్నతికి కృషి చేస్తుందని కొనియాడుతూ.. క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, 320జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేని సతీష్, ధీకొండ భూమేష్, కోడూరి వెంకటేశం, కన్న రమేష్ గౌడ్, పద్మనాయక వెలుమ సంఘం అసోసియేట్ డైరెక్టర్ జూపల్లి మాధవరావు, అంగన్వాడి టీచర్ సునీత, పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఆశా కార్యకర్త జమున, ఏఎన్ఎం భూలక్ష్మి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాజు . కారోబార్ సంపత్, విజయ్ కుమార్ లతోపాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**బిజెపి మండల అధ్యక్షుడు చిరువేరి సంపత్ కుమార్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 5:**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామానికి చెందిన యాట రాజా నర్సు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు మృతుడి కుటుంబాన్ని బిజెపి మండల అధ్యక్షుడు చిరువేరి సంపత్ కుమార్ బుధవారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గరిడే కిషన్ ఉపాధ్యక్షుడు యాట నరేష్ నాయకులు ధమ్మని అశోక్ సిరిపురం రమేష్ కల్వల సంపత్ కోడూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.